



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

మంగళవారం 03 ఫిబ్రవరి 2026

## పంచాయతీ లెక్కలు అడిగితే
# సెలవుల బాట!

### సమయపాలన శూన్యం అక్రమాలకు అండదండలు?



**కొండాపూర్ మేజర్ న్యూస్**

నూతనంగా ఏర్పడిన పాలకవర్గాలు ఆదాయం కలిగిన గ్రామపంచాయతీల్లో గత ఏడు సంవత్సరాల అభివృద్ధి పనులు, గ్రామపంచాయతీకి వచ్చిన ఆదాయ వనరులు, ఎంబీ రికార్డులు, ఖర్చుల వివరాలు అడుగుతున్న వేళడ సంబంధిత పంచాయతీ అధికారులు నెలల తరబడి సెలవులపై వెళ్లిపోతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**వ్యక్తిగత పనుల పేరుతో దీర్ఘ సెలవులు**

కొంతమంది అధికారులు ఇవన్నీ "వ్యక్తిగత వ్యవహారాలు" అంటూ బాధ్యతల నుంచి తప్పించుకుంటూ దీర్ఘకాల సెలవుల్లోకి వెళ్లిపోతున్నారని నూతనంగా ఎన్నికైన పాలకవర్గాలు ఆరోపిస్తున్నారు. లెక్కలు

మిగతా 7 లో..

## ఘోర రోడ్డు ప్రమాదం

### ఇద్దరు మృతి, ఐదుగురికి స్వల్ప గాయాలు
### సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండలంలో ఘటన

**న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్ :**

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా మరో ఐదుగురికి స్వల్ప గాయాలైన సంఘటన సోమవారం సంగారెడ్డ జిల్లా న్యాల్కల్ మండలం హుస్సెల్లి గ్రామ శివారులో జరిగింది. ఇందుకు సంబంధించి హద్నూర్ ఎస్ఐ సుజిత్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. న్యాల్కల్ మండలం వడ్డి గ్రామానికి చెందిన అంగన్‌వాడీ టీచర్ నడిమిదొడ్డి కమలమ్మ (40) పని



మిగతా 2 లో..

## హుస్నాబాద్ మున్సిపాలిటీలో....
# కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి

హుస్నాబాద్ ను అన్ని రంగాల్లో అభివృధి చేస్తున్నాం

కాంగ్రెస్ అభ్యర్థులు ప్రజల్లోనే ఉండాలి.. ప్రజా పాలన ప్రభుత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు వివరించాలి

- హుస్నాబాద్ లో డోర్ టూ డోర్ ఎన్నికల ప్రచారంలో మంత్రి పొన్నం ప్రభాకర్



మిగతా 7 లో..

## ప్రజావాణి సమస్యల సత్వర పరిష్కారానికి ప్రాధాన్యత నివ్వాలి

ప్రజావాణి కి 16 అర్జీలు.

జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య



మిగతా 2 లో..

# జిల్లా కలెక్టర్... ఆకస్మిక పర్యటనలు



**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్......**

దౌల్తబాద్ మండల పరిధిలోని ఇందుప్రియాల్ గ్రామంలో జిల్లా కలెక్టర్ హైమావతి సోమవారం రోజున పలు ఆకస్మిక పర్యటనలు చేశారు. గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రోగులకు అందించే వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఫార్మసీ స్టోర్, ల్యాబ్, ఇంజక్షన్ గదులను పరిశీలించారు. లోపల పరిశుభ్రత పాటించాలని రోగులకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్యం అందించాలని మెడికల్ ఆఫీసర్ కు సూచించారు. కంటి చూపు సమస్య కొరకు పిహెచ్సికి వచ్చిన

మిగతా 7 లో..

## బొమ్మ బొరుసు ఆటగాళ్లు అరెస్ట్

### - జిల్లా ఎస్పీ డి.వి శ్రీనివాసరావు



7 లో..

# ఘోర రోడ్డు ప్రమాదం



(మొదటి పేజీ తరువాయి..)

నిమిత్తం జహీరాబాద్‌కు వెళ్లింది. అయితే పనులు ముగించుకొని తిరిగి స్వగ్రామమైన వడ్డికి వెళ్లేందుకు ఆటో స్టాండ్ వద్దకు వచ్చి కర్ణాటకకు చెందిన ఆటోలో ఎక్కింది. ఆ ఆటోలో ఝరాసంగం మండలం వనంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని బోజా నాయక్ తండాకు చెందిన అంబ్యానాయక్ (55), బానోత్ బీబీ బాయి (45), బానోత్ అబ్బి. (8), కార్తీక్ (7), భువనేశ్వర్ (4)లు బీదర్ వెళ్లే ఆటోలో జహీరాబాద్ బస్టాండ్ వద్ద ఎక్కారు. జహీరాబాద్ బీదర్ రోడ్డుపై వెళ్తున్న క్రమంలో న్యాల్కల్ మండలం హుసెల్లి గ్రామ శివారులోకి రాగానే ఎదురుగా వస్తున్న (ఐచర్ కెఏ 63- 1018) గల ఐచర్ వ్యాన్ (ఆటో కెఏ38- 4300 నెంబర గల) ఆటోను బలంగా ఢీకొట్టింది. దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న ఏడుగురిలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా.. మరో ఐదుగురికి స్వల్ప గాయాలైనట్లు పోలీసులు తెలిపారు. మృతి చెందిన వారిలో న్యాల్కల్ మండలం వడ్డి గ్రామానికి చెందిన అంగన్‌వాడీ టీచర్ నడిమిదొడ్డి కమలమ్మ (40) , ఝరాసంగం మండలం వనంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని బోజా నాయక్ తండాకు చెందిన అంబ్యానాయక్ (55) ఉన్నారు. మిగతా ఐదుగురికి గాయాలయ్యాయి. కాగా ఆటో డ్రైవర్ కు స్వల్ప గాయాలయ్యాయని పోలీసులు తెలిపారు. గాయాలైన వారిని బీదర్ ఏరియాసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. మృతుల కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సుజిత్ తెలిపారు.





## ప్రజావాణి సమస్యల సత్వర

# పరిష్కారానికి ప్రాధాన్యత నివ్వాలి



**సంగారెడ్డి, మేజర్ న్యూస్ ప్రతినిధి....**

ప్రజావాణి లో వచ్చిన ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అధికారులకు సూచించారు. కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్లో సోమ వారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ సమస్యలపై జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, అడిషనల్ కలెక్టర్లు మాధురి, పాండు లతో కలిసి వినతులను స్వీకరించారుఈ సందర్భంగా అర్జీదా రులు భూ సమస్యలు, ఆసరా పింఛన్లు, ఇంది రమ్మ ఇండ్లు,తదితర అంశాలతో పాటు పంచాయతీరాజ్ ఇంజనీర్, విద్యుత్, వ్యవసాయ, విద్య, వైద్య ఆరోగ్య, ఎక్సైజ్, డి డబ్ల్యు ఓ, డి సి ఎస్ ఓ, పశుసంవర్ధక, శాఖలకు సంబంధించిన ఫిర్యాదులను కలెక్టర్ కు అందజేశారు. ఆయా వినతులను పరిశీలించి త్వరిత గతిన పరిష్కరించాలని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు ఆదేశించారు.ప్రజావాణి లో 16 అర్జీలు అందాయని తెలిపారు.

సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి లో వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి ఆర్జి దారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు మాధురి, పాండు,వివిధ శాఖల జిల్లా అధికారులు, రెవిన్యూ డివిజనల్ అధికారులు, కలెక్టరేట్ ఏ ఓ, ప్రజలు, పాల్గొన్నారు .



## కుస్తీ పోటీలు

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**



మండలంలోని కర్చల్ గ్రామంలో నిర్వహించిన శివారులోని శ్రీ హాజరత్ శానురె మరియు శ్రీ హాజరత్ సయ్యద్ యాదుల్ల హుస్సేని 101 దేవుండ్ల జాతరలో భాగంగా ఉర్సు ఉత్సవాలలో భాగంగా 5రోజులపాటు జరిగిన ఉత్సవాలు సోమవారం నాడు కుస్తీ పోటీలతో మౌనంగా ముగిసాయి.ఆఖరి రెండు కుస్తీ పోటీలో గెలిచిన వారికి గ్రామ సర్పంచ్ కాపు ఊర్మిళ శ్రీనివాస్ రెడ్డి, రాయికోడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, స్థానిక ఎస్ఐ చైతన్య కిరణ్ తో కలిసి 5తులాలు, 4.5తులాల వెండి కడియాలను అందించారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల సర్పంచ్ లు మహబూబ్ పాటిల్, కాశి బస్వారాజ్ పాటిల్, విష్ణు వర్ధన్ రెడ్డి,మునిపల్లి మొగులయ్య,పుర్ర తుల్జమ్మ హన్మంతు,లక్ష్మణ్ రావ్ పాటిల్, పిఏసిఎస్ మాజీ చైర్మన్ నజీర్ పటేల్, మాజీ కో ఆప్షన్ మెంబెర్ జహీర్ పటేల్, పలు గ్రామాల నాయకులు గెలుపొందిన వారికి బహుమతులు అందించారు తదితరులు పాల్గొన్నారు.



## కుట్టుమిషన్ శిక్షణ కేంద్రం ప్రారంభం

**కొండాపూర్ మేజర్ న్యూస్**




తోగర్‌పల్లి గ్రామంలో గ్రామ స్వరాజ్య సంస్థ ఆధ్వర్యంలో మహిళల కోసం కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆత్మ కమిటీ చైర్మన్ వై. ప్రభు హాజరై, గ్రామంలో ఇలాంటి శిక్షణ కేంద్రం ప్రారంభం కావడం సంతోషకరమని అన్నారు.గ్రామ మహిళలు ఈ అవకాశాన్ని పూర్తిగా వినియోగించుకొని ఆర్థికంగా స్వావలంబన సాధించాలని ఆయన సూచించారు. శిక్షణ పూర్తి చేసిన మహిళలకు సబ్సిడీ ద్వారా కుట్టుమిషన్‌లు అందజేస్తామని సంస్థ ప్రతినిధులు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ వినయ్ అక్కమొల్ల, పంచాయతీ సెక్రటరీ నర్సమ్మ, ప్రశాంత్ గౌడ్, సంస్థ ప్రతినిధులు గ్రామ మహిళలు పాల్గొన్నారు

## గ్రామ సమైక్య సంఘం భవనానికి భూమి పూజ

**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**

నారాయణఖేడ్ నియోజకవర్గం మండలంలోని లింగాపూర్ గ్రామంలో మహిళా గ్రామ సమైక్య సంగం వివో నూతన భవన నిర్మాణ పనులకు సోమవారం శ్రీకరం చుట్టారు సర్పంచ్ అన్నలదేశి రుక్మిణి హనుమాన్లు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు ప్రతి గ్రామంలో సంఘం భవన నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఏపీఓ సాయిలు వార్డు సభ్యులు సంఘం ప్రతినిధులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు



# మహిళల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

## - ఆకునూర్ గ్రామ సర్పంచ్ కొమ్మురవి
## - రూ. 50 లక్షలతో మహిళా సంఘం భవనానికి భూమి పూజ



చేర్యాల/మేజర్ న్యూస్ . చేర్యాల : మహిళల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఆకునూరు గ్రామ సర్పంచ్ కొమ్ము రవి అన్నారు. సోమవారం 2వ వార్డు పరిధిలోని రామాలయం వద్ద ఎన్ఆర్ఈజీఎస్ నిధుల కింద ఐదు మహిళా సమాఖ్య భవనాలకు మంజూరైన రూ. 50 లక్షల వ్యయంలో నిర్మించే భవనాలకు భూమి పూజ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన వాటి నుండి మహిళల సంక్షేమం కోసం ఉచిత బస్సు సౌకర్యంతో పాటు ఇందిరమ్మ చీరలు, వడ్డీ లేని రుణాలు,అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని అన్నారు. మహిళా సంఘాల అభివృద్ధి కోసం సమావేశాలు నిర్వహించుకోవడానికి భవనాలకు నిధులు మంజూరు కావడం సంతోషకరమని అన్నారు. కార్యక్రమంలో ఏపీఎం మొడుదుల ఆంజనేయులు, పంచాయతీ రాజ్ ఏఈ దాసరి శివకుమార్, కొయ్యడ సందీప్, ఉప సర్పంచ్ కడారి పల్లవి భాస్కర్, వార్డ్ సభ్యులు అందెలక్ష్మి కిష్టయ్య, జూపల్లి కార్తిక్ రెడ్డి, తాటికొండ శేఖర్ యాదవ్, ఎండి. హైమద్, భూమని భాస్కర్, ఘనపురం బాలనర్సవ్వ అంజయ్య, మంతపురి భాగ్య, సీసీ నర్సయ్య, వీఓఏ లు సూర్యకళ, కవిత, భవాణి,కర్ణాకర్, గ్రామ పెద్దలు అందె అశోక్,పల్లె కనకయ్య, తాటికొండ రాములు,ఉళ్లేంగల దేవదాసు, ఆకుల శ్రీనివాస్, పెంటపర్తి రాజిరెడ్డి, జూపల్లి హరివర్ధన్, కూస కిష్టయ్య, పొడిశెట్టి శ్రీనివాస్, మహిళా సంఘాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# హాకా సెంటర్ ను పరిశీలించిన ములుగుసహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్ అనిల్ కుమార్



మర్కుక్ మేజర్ న్యూస్: మండలంలోని గణేష్ పల్లి గ్రామంలో హాకా సర్వీస్ సెంటర్ ను సోమవారం పరిశీలించి ఎరువులు బుకింగ్ యాప్ ద్వారా జరుగుతున్న యూరియా సరఫరాను రైతులకు యూరియా యాప్ వినియోగించే విధానాన్ని రైతులకు వివరించడం జరిగింది మండలంలో సరిపడా యూరియా అందుబాటులో ఉందని మండలంలోని రైతులందరూ కూడా సిద్దిపేట జిల్లాలో ఎక్కడ నుంచి అయినా యూరియా కొనుగోలు చేయవచ్చని వారికి వివరించడం జరిగింది అలాగే కౌలు రైతులు కూడా పట్టాదారు అనుమతితో యూరియాను పొందవచ్చని వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి. రాము మరియు హాకా సెంటర్ నిర్వాహకులు కండి నగేష్ గారు వివిధ గ్రామాల రైతులు రైతులు పాల్గొనడం జరిగింది

# బుకింగ్ యాప్ పై అవగాహన కల్పించిన మండల వ్యవసాయ అధికారి



మిడిదొడ్డి,మేజర్ న్యూస్.మండల కేంద్రంలో సోమవారం రోజున యూరియా బుకింగ్ యాప్ పైన ఫర్టిలైజర్ డీలర్స్ కి అలాగే రైతులకి మండల వ్యవసాయ అధికారి మల్లేశం అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంతవరకు ఇచ్చిన ఆఫ్లైన్ యూరియా కార్డ్ చెల్లుబాటు కాదన్నారు.ప్రతి రైతు ప్లే స్టోర్ లో నుంచి ఫర్టిలైజర్ యాప్ డౌన్లోడ్ చేసుకుని పట్టా పాస్ బుక్ కి లింక్ ఉన్న మొబైల్ నెంబర్ ఎంటర్ చేసి ఏ పంట వేశారో ధ్రువీకరించి యూరియా బుక్ చేసుకోవాల్సి ఉంటుందన్నారు.రైతులు యూరియా బుక్ చేసుకున్న తర్వాత 24 గంటల్లోపు ఎప్పుడైనా తీసుకోవచ్చునని తెలిపారు.ఒకవేళ వెళ్లలేని పరిస్థితి ఉంటే 24 గంటల తర్వాత బుక్ చేసుకున్న స్లాట్ డిలీట్ అవుతుందన్నారు. మళ్లీ కొత్తగా బుక్ చేసుకోవచ్చునని చెప్పారు.ఇంతకుముందు మండల పరిధిలోని షాప్స్ లోనే తీసుకునే వెసులుబాటు ఉండేది అని ఇప్పుడు రైతులు తమకు నచ్చిన మండలంలో నచ్చిన షాపు లో బుక్ చేసుకోవచ్చునని సూచించారు.ఎట్టి పరిస్థితుల్లో రైతులు ఆన్లైన్ ద్వారానే తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఇంతకుముందు ఆఫ్లైన్లో ఇచ్చిన యూరియా కార్డ్ ద్వారా తీసుకున్న యూరియా బ్యాగ్స్ మైనస్ చేసి ఇవ్వడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఏఈఓలు అఖిల్, ప్రశాంత్,రేఖ, సమజాత పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి



మద్దూరు/మేజర్ న్యూస్. గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని గ్రామ సర్పంచ్ ఇట్టబోయిన కనక చంద్రం అన్నారు.మండలంలోని గాగిల్లాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ ఇట్టబోయిన కనక చంద్రం అధ్యక్షతనంగా సోమవారం గ్రామసభ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. పలువురు గ్రామస్తులు గ్రామంలో నెలకొన్న సమస్యలను గ్రామసభ దృష్టికి తీసుకురావడంతో గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. ముఖ్యంగా గ్రామంలో పరిశు భ్రతపై ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు తెలిపారు. స్వచ్ఛతలో గ్రామానికి అవార్డు తీసుకురావడమే లక్ష్యంగా పనిచేయనున్నట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గొడుగు బాలరాజు, పంచాయతీ కార్యదర్శి రజియా, మిషన్ భగీరథ ఏఈ లక్ష్మి, ఏఎన్ఎం నిర్మల, జిపిఓ రవీందర్, సీఏ ఆంజనేయులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరిప్రసాద్, కారోబార్ బోయిని శ్రీకాంత్, వివిధ శాఖల అధికారులు అంగన్వాడీ టీచర్లు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లో చేరిన బిజెపి నాయకుడు

చేర్యాల /మేజర్ న్యూస్ : చేర్యాల మండలశీ పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బీజేపీ మాజీ ఎస్సీ మోర్చా అధ్యక్షుడు, భవన నిర్మాణ కార్మిక మండల అధ్యక్షుడు కుర్రారం బాల నర్సయ్య జనగామ నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరాడు. ఈ సందర్భంగా కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి జరుగుతుందని ఆయన తెలిపారు.కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాలు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు బాల నరసయ్య తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షుడు మంజె మల్లేశం, పట్టణ అధ్యక్షుడు దాసరి శ్రీకాంత్, యూత్ కాంగ్రెస్ భువనగిరి పార్లమెంట్ మాజీ కార్యదర్శి మారెళ్ళ భాస్కర్ రెడ్డి, ఉడుముల భాస్కర్ రెడ్డి, ఆగం రెడ్డి, జడ్పిటిసి దాసరి కళావతి, మల్యాల వేణు, పోతిరెడ్డిపల్లి ఎంపీటీసీ కోట వెంకటస్వామి, తాడికొండ సదానందం, ఉపేందర్, పోతురాజు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# నివాళులు అర్పించిన ఎక్సైజ్ పోలీస్ అధికారులు



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్. నిజామాబాద్ జిల్లాలో విధి నిర్వహణలో భాగంగా గంజాయి స్మగ్లర్ల దాడిలో వీరమరణం పొందిన ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్యకు సోమవారం రోజున జిల్లా కేంద్రంలోని ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లో ఎక్సైజ్ పోలీస్ అధికారులు ఆమె చిత్ర పటానికి పూల మాల వేసి నివాళు లు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిర్వహణలో ప్రాణాలు అర్పించిన సౌమ్య త్యాగం ఎక్సైజ్ శాఖకు మాత్రమే కాకుండా సమాజానికి ఆదర్శమని వారు పేర్కొన్నారు. టాస్క్ ఫోర్స్ అధికారులు, స్టేషన్ సిబ్బంది ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా గంజాయి స్మగ్లింగ్ వంటి అక్రమ కార్యకలాపాలపై మరింత కఠిన చర్యలు తీసుకుంటామని వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సిఐ లు శ్రీనివాస్, శ్రీధర్, సరిత ఎస్సైలు విజయ్, కిరణ్, శ్రీనివాస్ హెడ్ కానిస్టేబుల్ చెన్న గౌడ్, అంజయ్య తో పాటు కానిస్టేబుల్స్, సిబ్బంది పాల్గొన్నారు.

# పేదలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్

## - సర్పంచ్ మల్లం కనకవ్వ ఐలయ్య



కుకునూరుపల్లి/మేజర్ న్యూస్. ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్న బాధిత కుటుంబ సభ్యులు సీఎం రిలీఫ్ ఫండ్ సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ మల్లం కనుకవ్వ ఐలయ్య అన్నారు. కుకునూరుపల్లి మండల కేంద్రానికి చెందిన బాధితురాలైన దొంతి అర్చన తండ్రి మల్లేశంకు19,500రూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు సోమవారం అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స నిమిత్తం బాధిత కుటుంబ సభ్యులు సీఎం రిలీఫ్ ఫండ్ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ హరీష్ రావు యాదవ్ రెడ్డి సహాయక సహకారాలతో మంజూరైనట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కనకయ్య గడ్డం నరేష్ భూరమైన నర్సింలు నాగులపల్లి రఘుపతి ఆది రాములు రెడ్డమైన రమేష్ పాల శేఖర్ పాల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధే లక్ష్యం... సీఎం రేవంత్ రెడ్డికే సాధ్యం..!

## కలిసి నడుదాం... కాంగ్రెస్ పార్టీ గెలిపిదాం..!
## జహీరాబాద్ ను అభివృద్ధి చేదాం..!
### 20వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాగరాణి

**జహీరాబాద్ మేజర్ న్యూస్ :**
తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాలను చూసి ప్రజల్లో మంచి ఆదరణ, అభివృద్ధిని చూడలేక ఓర్వలేని మాటలు బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతున్నారని 20వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాగరాణి జనార్ధన్ ఎద్దేవ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి చేపడుతున్న సంక్షేమ పథకాలు 200ల యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు రుణమాఫీ, రైతు బంధు, వ్యవసాయ పంటలకు విత్తనాలు, డ్రిప్ సబ్సిడీ, ఇందిరమ్మ ఇండ్లు వంటి సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేని ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 20వ వార్డు ప్రజలకు తమ సహాయ సహకారం ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని వార్డు అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తానని పేర్కొన్నారు.



# తాగునీటి సమస్య లేకుండా అధికారులతో సమీక్ష

## గ్రామ సర్పంచ్ జైపాల్ నాయక్



**పుల్కల్ మేజర్ న్యూస్;**
చౌటాకూర్ మండల పరిధిలోని బొమ్మ రెడ్డి గూడెంలో రాబోయే వేసవి కాలంలో గ్రామస్థులకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా చూడాలని చౌటకూర్ మండలం బొమ్మరెడ్డిగూడెం సర్పంచ్ జైపాల్ నాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన త్రాగు నీటి సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ..నీటి సరఫరాకు సంబంధించి అవసరమైన మరమ్మతులు, కొత్త పనుల ప్రతిపాదనలను వెంటనే సిద్ధం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో సువర్ణ,ఏఇ నాగసాయి,పంచాయతీ కార్యదర్శి నరేష్ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజలు నాకిచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటా నెల్లి రాజు సంగమేశ్వర్

- ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయను..
- సర్పంచ్ నెల్లిరాజు సంగమేశ్వర్ సంకల్పం ...



**కొల్చారం సూర్య మేజర్ న్యూస్..**
మెదక్ జిల్లా కొల్చారం మండలం రాంపూర్ ప్రజలు నాకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటా ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయను ఐదేళ్ల కాలంలో గ్రామాన్ని నందనవనంగా తీర్చిదిద్దుతానని కొల్చారం మండలంలోని రాంపూర్ గ్రామ సర్పంచ్ నెల్లిరాజు సంగమేశ్వర్ అన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం కోసం 10 లక్షలు మంజూరు అయినవి అని అన్నారు. ప్రహరీ నిర్మాణం కోసం సర్పంచ్ నెల్లి రాజు సంగమేశ్వర్ భూమి పూజ చేసి ముగ్గు పోసి పనులు ప్రారంభించారు. అలాగే మహిళా సమైక్య భవన నిర్మాణం కోసం రెండు చోట్ల సర్పంచ్ స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఈ మారుతి, ఉప సర్పంచ్ శ్రీశైలం, వార్డు సభ్యులు, నాయకులు పోచయ్య, గోవర్ధన్ రెడ్డి, వి ట్టల్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆరు గుండ వెంకటరమణ గ్రామస్తులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో గెలుస్తుంది

## టేక్మాల్ మండల పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్



ప్రతిపక్షాలు టి.ఆర్.ఎస్, బీజేపీలు ఎన్ని కుట్రలు,కుతంత్రాలు చేసి ప్రజల మన్నలు పొందాలి అని చూసిన మిమ్మల్ని నమ్మే ప్రాసక్తే లేదు అది మొన్న జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో తెలిపోహింది..దొంగలు దొంగలు అంటే భుజాలు తడుముకున్నట్లు సీట్ విచారణ చేస్తే సహకరించి నిజాహితిని నిరూపించుకోక ధర్నాలు చేయడం విడ్డురం..బి.ఆర్ .యస్.నాయకులు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఎన్ని ఇబ్బందులు పెట్టిన ప్రజలు మున్సిపల్ ఎన్నికల్లో మెజార్టీ స్థానాల్లో గెలిపించడం ఖాయం..ముక్యంగా ఆందోల్ నగర పంచాయతీ కాంగ్రెస్ అన్ని వార్డులను గెలుచుకుని శ్రీ .దామోదర రాజనర్సింహ ,వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులకు అక్కడి ఓటర్లు అభివృద్ధి కి కానుకగా ఎవ్వబోతున్నారు...జై.. కాంగ్రెస్... జై దామోదర రాజనర్సింహ. అందోల్ మున్సిపాలిటీ ప్రజలు ఆలోచించి అభివృద్ధికి ముందు బాట వేస్తారని ఆశిస్తున్నాము.

# ప్రచారం ఉధృతం చేసిన 21 వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి వీణ హరీష్



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**
సంగారెడ్డిలో మున్సిపల్ ఎన్నికల వేడి మొదలైంది. ప్రధాన పార్టీలు ప్రచారంలో దూసుకుపోతున్నాయి. 21వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి తోపాజి వీణ హరీష్ తనదైన శైలిలో ప్రచారంలో దూసుకుపోతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ఇంటింటికి చేర్చే బాద్యత తీసుకుంటానని ఆమె అన్నారు. వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ప్రజలు ఎన్నికల్లో ఆశీర్వదించాలని కోరారు. వార్డుకు ఎక్కువ నిధులు తెచ్చి ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించే బాధ్యత తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సుధాకర్ గౌడ్, బర్దిపురం సుధాకర్, వార్డు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# ఘనంగా శ్రద్ధ హైస్కూల్ లో స్పోర్ట్స్ మీట్

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**
సంగారెడ్డి పట్టణంలోని శ్రద్ధ హైస్కూల్లో యాన్యువల్ స్పోర్ట్స్ మీట్ ఘనంగా జరిగింది. ఈ స్పోర్ట్స్ మీట్ ను మండల విద్యాధికారి విద్యాసాగర్ ప్రారంభించారు. స్కూల్ ప్రిన్సిపాల్ పాండు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్కూల్ పిల్లల ఆటలు,పాటలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూన వేణుగోపాలకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు ఆటల్లో పాటల్లో నేర్పు సాధించాలని ఆయన అన్నారు. మానసిక దృఢత్వానికి ఆటలు ఉపయోగపడతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ సిబ్బంది, విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బిజెపి అభ్యర్థుల తరఫున ప్రచారానికి రానున్న ఎంపీ , ఎమ్మెల్సీ

## బిజెపి మండల శాఖ అధ్యక్షుడు కొత్త కాపు జగన్ రెడ్డి

**జిన్నారం మేజర్ న్యూస్:**



జిన్నారం మున్సిపల్ ఎన్నికలు 2026 సందర్భంగా పలు గ్రామాల్లో బిజెపి అభ్యర్థుల తరఫున ఎన్నికల ప్రచారానికి నేడు మెదక్ పార్లమెంటు సభ్యుడు రఘునందన్ రావు, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అంజిరెడ్డి సంగారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షురాలు గోదావరి రానున్నట్లు బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు కొత్త కాపు జగన్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రచార షెడ్యూల్ ఆయన వెల్లడించారు. ఉదయం 9 గంటలకు అండూర్, 10 గంటలకు ఇమామ్ నగర్, 11 గంటలకు సోలక్ పల్లి, మధ్యాహ్నం ఒంటిగంటకు శివానగర్, 3 గంటలకు ఊట్ల, సాయంత్రం 4 గంటలకు పెద్దమ్మ గూడెం, 5 గంటలకు జిన్నారం, 6 గంటలకు రాళ్లకత్వ గ్రామాల్లో ముఖ్య నాయకులు ప్రచారంలో పాల్గొంటారని తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు సకాలంలో పాల్గొనాలన్నారు.

# సకాలంలో పంటలను వేస్తే అధిక దిగుబడులు పోందవచ్చు

## - వరికి బదలుగా ప్రత్యమ్నయ పంటలపై అవగాహన
## - ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ మహాదేవప్ప



సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్: రైతులు పంటలను సకాలంలో వేస్తే అధిక దిగుబడులు పోందవచ్చని రాజేంద్రనగర్ వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ మహాదేవప్ప అన్నారు. సోమవారం మండల పరిధిలోని బచ్చాయిపల్లి గ్రామంలో సిద్దిపేట తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో యాసంగి పంటలపై వాతావరణ ప్రభావం, పాటించవలసిన మెలకువలు, వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన, శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి, మొక్కజొన్న, ప్రొద్దు తిరుగుడు పంటలను సకాలంలో వేస్తే, యాసంగిలో అధిక ఉష్ణోగ్రత, వడగండ్ల వల్ల పంట నష్టం జరగకుండా అధిక దిగుబడులు పొందవచ్చని అన్నారు. రైతు విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త పల్లవి మాట్లాడుతూ వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటలైన మొక్కజొన్న, పొద్దుతిరుగుడు, పెసర, మినుము, నువ్వులు, కూరగాయలు, కుసుమ వంటి పంటలను వేసుకుంటే, పంట మార్పిడి జరగడమే కాక, అధిక సమస్యతో కూడుకున్న కాండంతొలుచు పురుగును చాలావరకు సమర్థవంతంగా నివారించవచ్చునని అన్నారు. అదేవిధంగా తక్కువ నీరు, తక్కువకాల పరిమితి, తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి పొందవచ్చునని తెలిపారు. ఏ డి ఏ పద్మ మాట్లాడుతూ రైతులు యూరియాను యాప్ ద్వారా మాత్రమే బుక్ చేసుకోవాలని, యాప్ ను ఎలా వాడాలో వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నరేష్,వ్యవసాయ విస్తరణ అధికారిని సుమిత్ర, బచ్చాయిపల్లి గ్రామ సర్పంచ్ ప్రేమలత, ఉప సర్పంచ్ అరుణ, గ్రామ రైతులు, పాల్గొన్నారు.

# నేటి నుండి బ్రహ్మోత్సవాలు ప్రారంభం





సిద్దిపేటరూరల్, మేజర్ న్యూస్: రూరల్ మండలం పుల్లూరు గ్రామంలోని తిరుమల కొండలో శ్రీ లక్ష్మీ గోదా సమేత వేంకటేశ్వరస్వామి 15వ వార్షిక బ్రహ్మోత్సవాలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. సోమవారం వైదిక నిర్వాహకులు కలకుంట్ల వెంకట నరసింహాచార్యులు, శ్రీ వత్సవచార్యులు కోవెల పూజారి రామానుజ రామచంద్ర స్వామితో కలిసి మాట్లాడుతూ 3వ తేదీన ఉదయం (నేడు) మూలమూర్తి అభిషేకం, సాయంత్రం గరుడ వాహన సేవ, 4వ తేదీన ఉదయం సుప్రభాతం, నిత్యారాధన, మధ్యాహ్నం సామూహిక విష్ణు సహస్రనామ పారాయణం, స్వస్తివాచనం, 5వ తేదీన ప్రాబోధిక, యాగశాల ప్రవేశం, ధ్వజారోహణం, సాయంత్రం భేరీ పూజ, హోమం, బలిహరణం, 6వ తేదీన ఉదయం నిత్య హోమం, హస్తా నక్షత్రయుక్త, అభిజిత్ లగ్నమున శ్రీవారి కల్యాణం, అన్నదానం, సాయంత్రం మూలమంత్ర హవనం, 7వ తేదీన ఉదయం విశేష సుదర్శన నరసింహ హవనం, మధ్యాహ్నం మహాపూర్ణహుతి, చక్రతీర్థం, సాయంత్రం సప్తావరణం, ఆచార్య సన్మానం వంటి కార్యక్రమాలతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని అర్చకులు వెంకట నరసింహాచార్యులు, శ్రీ వత్సవచార్యులు తెలిపారు. గ్రామ ప్రజలతోపాటు మండల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

# నూతన మస్జీద్ ప్రారంభం



దుబ్బాక మేజర్ న్యూస్.దాతల సహాయం తో నూతనంగా నిర్మించిన మజీద్ ను అట్ట హాసంగా ప్రారంభించారు. దుబ్బాక మండల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామములో సుమారు కోటి రూపాయలతో దాతల సహకారంతో నూతన మసీదును హైదరాబాద్ వారు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తిమ్మాపూర్ లో పాత మజీద్ శిథిలావస్థకు చేరడంతో దాని స్థానంలో దాతలు సుమారు కోటి రూపాయల వ్యయంతో నిర్మించినట్లు తెలిపారు. హిందూ-ముస్లిం ఒకటే నని సహకరించిన గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ సభ్యులు మస్జీద్ కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజావ్యతిరేక బడ్జెట్...

## - సిపిఎం మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్



బెజ్జంకి,మేజర్ న్యూస్: కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్ పై సిపిఎం మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.మోదీ ప్రభుత్వం పెద్ద కార్పొరేట్ సంస్థలకు రాయితీలు ప్రకటిస్తూ,చిన్న పరిశ్రమలను విస్మరించడం ప్రజా వ్యతిరేకతను చాటుతూ ధనవంతులకు కొమ్ముకాస్తుందనేది తేటతెల్లం చేసింద న్నారు. ఈ బడ్జెట్ లో ఎరువులు, ఆహారం, విద్య,పెట్రోలియం,సబ్సిడీల్లో కోత పెట్టి రైతులు,కార్మికుల ప్రయోజనాలను విస్మరించిందని,ఈ బడ్జెట్ కార్పొరేట్ల కోసం రూపొందించిన బడ్జెట్ అని తిప్పారం శ్రీనివాస్ సోమవారం పత్రికా ప్రకటనలో మండిపడ్డారు.

# ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకునేవారికి గుడ్‌న్యూస్..

## - కేంద్రం నుంచి రూ.1.50 లక్షలు.. బడ్జెట్‌లో ప్రకటన

సిద్దిపేట మేజర్ న్యూస్: ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకునేవారికి కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ తెలిపింది. కేంద్ర ప్రభుత్వం తన వాటాగా రాష్ట్ర ప్రభుత్వంతో కలిపి అందించనుంది. ఈ మేరకు కేంద్ర బడ్జెట్‌లో కేటాయింపులు జరిగాయి. పట్టణ ప్రాంతాల్లోని ఇళ్లకు రూ.1.50 లక్షలు, గ్రామీణ ప్రాంతాల్లో నిర్మించుకునే ఇళ్ల నిర్మాణాలకు రూ.72 వేలు అందనుంది. 4.13 లక్షల ఇళ్లకు నిధులు : రాష్ట్రంలో 4.13 లక్షల ఇళ్లకు పీఎం ఆవాస్ యోజన పథకం కింద కేంద్రం నిధులు కేటాయించింది. 2026-27 ఆర్థిక సంవత్సరంలో 13 లక్షల ఇళ్లకు వాటా ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరింది. అయితే రాబోయే ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రానికి 1.13 లక్షల ఇళ్లు కేంద్రం పీఎంఏవై అర్బన్ 2.0 పథకంలో భాగంగా కేటాయించింది. ఈ రైళ్లకు కేంద్రం తన వాటాగా రూ.1.50 లక్షల చొప్పున లబ్దిదారులకు ఇవ్వనుండగా.. ఇందుకోసం రూ.1,690 కోట్లు కేటాయించింది. పీఎంఏవై గ్రామీణ పథకంలో భాగంగా 25 లక్షల ఇళ్లకు కేంద్రం వాటా ఇవ్వాలని నిర్ణయించింది. 3 లక్షల ఇళ్లు : కేంద్రం ప్రకటించిన నిధులతో గ్రామీణ ప్రాంతాల్లో 3 లక్షల ఇళ్లు రానున్నాయి. ఒక్కో ఇంటికి రూ.72 వేల చొప్పున రూ.2,160 కోట్లు కేంద్రం కేటాయించింది. ఇక ఆదివాసీల కోసం 10 వేల ఇళ్లను కేంద్రం ప్రకటించగా.. ఇందుకు సంబంధించి ఒక్కో ఇంటికి రూ.1.20 లక్షలు రానుంది. కాగా రేవంత్ సర్కార్ ఇప్పటికే రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తోంది. దశలవారీగా లబ్దిదారులను ఎంపిక చేస్తూ ఇళ్లను మంజూరు చేస్తోంది. మార్చి నుంచి కొత్త ఇళ్లను మంజూరు చేసేందుకు సిద్ధమవుతోంది. ఈ క్రమంలో ఇందిరమ్మ ఇళ్ల పథకంలో కేంద్రం తన వాటా ఇవ్వనుండటంతో రాష్ట్ర ప్రభుత్వానికి కూడా ఊరట కలిగింది. కేంద్ర ప్రభుత్వం పీఎం ఆవాస్ యోజన, పీఎంఏవై అర్బన్, పీఎంఏవై గ్రామీణ పథకాలను అమలు చేస్తోంది. వీటి ద్వారా ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకునేవారికి కేంద్రం వాటా అందనుంది. ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని కాంగ్రెస్ సర్కార్ కీలకంగా తీసుకున్న సమయంలో కేంద్రం తన వాటా కేటాయించడంతో ప్రభుత్వ వర్గాలు సంతోషం వ్యక్తం చేస్తున్నాయి.

# రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు తెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ

## - విద్యార్థులకు భాషా నైపుణ్యాలు అందించాలి
## - కడవేర్గు ప్రధానోపాధ్యాయులు రాజమణి



చేర్యాల మండలం కడవేరుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో జరుగుతున్న కాంప్లెక్స్ మీటింగ్ లో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీమతి రాజమణి రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు తెలంగాణ 2026 సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు భాషా నైపుణ్యాలు అందించాలని ఆమె ఉపాధ్యాయులకు సూచించారు. సంఘశీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుళ్ళపల్లి తిరుమల కాంతికృష్ణ మాట్లాడుతూ సంఘం చేసిన నిర్విరామ కృషి తో పండితులు పదోన్నతులు పొంది స్కూల్ అసిస్టెంట్ లు గా మారినారని, భాషా బోధనలో చిత్తశుద్ధి తో కృషి చేయాలని కోరారు. సంఘ పటిష్టతకు సహకరించాలని కోరారు అలాగే టేట్ నిబంధన రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘశీ జిల్లా బాధ్యులు కనకలింగం, రిసోర్స్ పర్సన్స్ అంజిరెడ్డి,శ్రీనివాస్,రఘుపతి, ఉపాధ్యాయులు శ్రీనివాస్,నవీన్,ఉప్పలయ్య, ఎం.ఆర్.మూర్తి,కరుణాకర్, భాగ్యలక్ష్మి, సౌందర్య, పద్మ, శారద,కవిత, సీఆర్ పి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు నూతన గృహ నిర్మాణాల భూమి పూజ కార్యక్రమాలలో పాల్గొన్న రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య





దుబ్బాక మేజర్ న్యూస్. మండల కేంద్రంలోని భూంపల్లి గ్రామంలో పలువురికి చెందిన పంజ నవనీత నీల అమృత తెల్లకుల స్వప్న ఇందిరమ్మ ఇల్లు నిర్మాణాలకు భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించి ఎస్సిఎస్టీ చైర్మన్ వెంకటయ్య ను ఆహ్వానించగా వారు హాజరు అయ్యారు. చైర్మన్ వెంకటయ్య తో పాటు అక్బరు పేట-భూంపల్లి మండలం సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మండల కుమార్ భూంపల్లి సర్పంచ్ జన్నారెడ్డి ఉపసర్పంచ్ బాల్శెట్టి అనూష నందం వార్డ్ సభ్యులు రంజిత్ లక్ష్మీ నర్సవ్వ నాయకులు బోయ శ్రీనివాస్ పాపని రామగౌడ్ బొమ్మరి లింగం మాజీ ఉపసర్పంచ్ వడ్ల ప్రభాకర్ అబ్బుల బాలా గౌడ్ నీల రమేష్ సన్నిత్ సతీష్ రాకేష్ నరేష్ రాజు పాల్గొన్నారు.

# బెజ్జంకిలో ముగిసిన సీఎం కప్ క్రీడలు



బెజ్జంకి,మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని బాలుర ప్రభుత్వోన్నత పాఠశాలలో రెండు రోజులుగా సాగిన సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలు సోమవారంతో ముగిశాయి.క్రీడల్లో గెలుపొందిన విజేతలకు అధికారులు,ప్రజా ప్రతినిధులు బహుమతులు ప్రధానం చేశారు.ఎంపీడీవో కడవెర్గు ప్రవీణ్,ఎంఈఓ మహతి లక్ష్మి,బెజ్జంకి,బేగంపేట్ పంచాయతీ కార్యదర్శులు ప్రణీత్ రెడ్డి,కృష్ణారెడ్డి,సర్పంచులు బొల్లం శ్రీధర్,తాళ్లపల్లి భీమయ్య,ఉపాధ్యాయులు,పీడీ,పీఈటీ లు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా బుకింగ్ మొబైల్ యాప్ అమలు

## - మండల వ్యవసాయ అధికారి సతీష్

కోహెడ మేజర్ న్యూస్:రైతులకు యూరియా ఎరువులు సకాలంలో,పారదర్శకంగా అందించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన"యూరియా బుకింగ్ - మొబైల్ యాప్"ను ఈరోజు నుండి కొహెడ మండలంలో అమలు చేసినట్లు తెలిపారు.యూరియా అక్రమాల నివారణకు సాంకేతికతను వినియోగిస్తున్నామని,రైతుల ఖాతా ఆధారంగానే యూరియా బుకింగ్ విధానం అమలు చేయబడుతుందని పేర్కొన్నారు.రైతులు కాకుండా ఇతరులు యూరియా కొనుగోలు చేయకుండా కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఇకపై యూరియా బుకింగ్ మొత్తం మొబైల్ యాప్ ద్వారానే జరుగుతుందని,రైతులు యాప్‌లో పంట వివరాలు నమోదు చేసి అవసరమైన యూరియా పరిమాణాన్ని బుక్ చేసుకోవచ్చన్నారు.పాస్‌బుక్ నంబర్,మొబైల్ నంబర్ నమోదు చేసిన తరువాత ఓటీపీ ద్వారా ధృవీకరణ జరుగుతుందని చెప్పారు.రైతు భూమి విస్తీర్ణం,పంట వివరాల ఆధారంగా అవసరమైన యూరియా పరిమాణం యాప్‌లో కనిపిస్తుందని వివరించారు.భూమి విస్తీర్ణాన్ని బట్టి యూరియా విడతలుగా అందజేస్తామని తెలిపారు.5 ఎకరాల లోపు రైతులకు రెండు విడుతలలో,5 నుంచి 20 ఎకరాల రైతులకు మూడు విడుతలలో,20 ఎకరాల కంటే ఎక్కువ భూమి ఉన్న రైతులకు నాలుగు విడుతలలో యూరియా సరఫరా చేస్తామని వెల్లడించారు.రైతులు డీలర్ వద్దకు వెళ్లే ముందు తప్పనిసరిగా బుకింగ్ నంబర్ తీసుకొని వెళ్లాలని,డీలర్లు బుకింగ్ నంబర్ మరియు ఆధార్ నంబర్ పరిశీలించిన తరువాతే యూరియా ఇవ్వాలని సూచించారు.బుకింగ్ చేసిన 24 గంటలలోపు యూరియా కొనుగోలు చేయాలని తెలిపారు.ఈ విధానం ద్వారా రైతులు, ఎన్‌డీఎస్ రైతులు, కౌలు రైతులు కూడా బుకింగ్ చేసుకోవచ్చని, యూరియా పంపిణీ పూర్తిగా ఈ-పాస్,యాప్ విధానంలోనే జరుగుతుందని స్పష్టం చేశారు.ఒక్క ఎకరాకు అవసరమైన పరిమాణంలోనే యూరియా సరఫరా చేయబడుతుందని చెప్పారు.యాప్ ద్వారా జిల్లా వ్యాప్తంగా యూరియా ఎక్కడ అందుబాటులో ఉందో రైతులకు నేరుగా సమాచారం లభిస్తుందని తెలిపారు.రైతులు తమ అవసరానికి అనుగుణంగా యూరియా బుక్ చేసుకోవాలని తెలిపారు.



కొహెడ మండలంలో ఈ రోజు 3 గంటల వరకు 417 మంది రైతులు 1409 బస్తాల యూరియాను యాప్ ద్వారా బుక్ చేసుకోవడం జరిగిందని తెలిపారు.

# కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు మొండి చెయ్యి

- గతంలో తల్లిని చంపి బిడ్డను బ్రతికించారని..
- తెలంగాణపై విషం చిమ్మిన ప్రధాని నరేంద్ర మోడి...
- 2014 తర్వాత కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తెలంగాణకు చేసిందేమీ లేదు..
- పునర్విభజన చట్టం ద్వారా ఆంధ్రప్రదేశ్ కు న్యాయం చేస్తూ..
- తెలంగాణపై వివక్ష చూపుతున్న బిజెపి...



దుబ్బాక మేజర్ న్యూస్. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి మరోసారి తీవ్ర అన్యాయం జరిగిందని దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ మండిపడ్డారు.తెలంగాణ అభివృద్ధిని పూర్తిగా విస్మరించి కేంద్ర ప్రభుత్వం మొండిచేయి చూపిందని ఆయన విమర్శించారు.గతంలో తల్లిని చంపి బిడ్డను బ్రతికించారంటు తెలంగాణపై విషం చిమ్మిన ప్రధాని నరేంద్ర మోడీ ఇప్పటికీ అదే వైఖరిని కొనసాగిస్తున్నారని ఆరోపించారు.2014 తర్వాత కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి తెలంగాణకు చెప్పుకోదగ్గ అభివృద్ధి పనులు ప్రత్యేక నిధులు ఏవీ తీసుకురాలేదని ఆయన అన్నారు.పునర్విభజన చట్టంలో రెండు తెలుగు రాష్ట్రాలకు న్యాయం చేయాలని ఉంటే కేవలం ఆంధ్రప్రదేశ్‌కు న్యాయం చేస్తూ అదే సమయంలో తెలంగాణపై వివక్ష చూపించడం బీజేపీ ప్రభుత్వ ద్వంద వైఖరికి నిదర్శనమని పేర్కొన్నారు. తెలంగాణ నుంచి ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు ఉన్నప్పటికీ రాష్ట్రానికి నిధులు తీసుకురాలేని దుస్థితి లో బిజెపి ఎంపీలు ఉన్నారని విమర్శించారు.తెలంగాణ ప్రజల ఆకాంక్షలను పక్కన పెట్టి రాజకీయ ప్రయోజనాల కోసమే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తోందని పాతూరి వెంకటస్వామి గౌడ్ తీవ్రంగా ఎండగట్టారు. తెలంగాణకు బిజెపి చేస్తున్న అన్యాయాన్ని ప్రజలు గమనిస్తున్నారని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించడమే దీనికి పరిష్కారం అని ఆయన స్పష్టం చేశారు.

# కాశీ విశ్వేశ్వరయ్య స్వామి కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే





దుబ్బాక మేజర్ న్యూస్. దుబ్బాక నియోజకవర్గం స్వగ్రామమైన పోతారం గ్రామంలో కాశీ విశ్వేశ్వరయ్య స్వామి వారి మొదటి వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన కల్యాణ మహోత్సవంలో దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ఎస్సీ--ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని గ్రామ ప్రజల సుఖశాంతులు నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రార్థనలు చేశారు. అనంతరం ఆలయ అభివృద్ధి కార్యక్రమాలపై ఆలయ కమిటీ సభ్యులతో చర్చించారు.ఈ కార్యక్రమంలో పోతారం గ్రామ రెడ్డి సంఘం సభ్యులు గ్రామ పెద్దలు భక్తులు ప్రజాప్రతినిధులు మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలి



మద్దూర్/మేజర్ న్యూస్. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పనులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మద్దూరు మండలంలోని రేబర్తి గ్రామ సర్పంచ్ నీరటి శ్రీనివాస్ అన్నారు. సోమవారం గ్రామంలో ఉపాధి హామీ పథకం పనులను సర్పంచ్ శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. గ్రామీణ కూలీలకు ఉపాధి కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని అమలు చేస్తుందన్నారు. కూలీలు ప్రతిరోజు పనులకు రావాలని సూచించారు. అంతకుముందు గ్రామపంచాయతీ కార్యాలయంలో పాలకవర్గంతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మాధవ్ జాదవ్, ఉప సర్పంచ్ బియ్య రమేష్, వార్డు సభ్యులు, ఫీల్డ్ అసిస్టెంట్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనుల పరిశీలన



మద్దూర్/మేజర్ న్యూస్. మద్దూరు మండలంలోని రేబర్తి గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను సోమవారం హౌసింగ్ డిఈ శంకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులు పరిశీలించడం జరిగిందని అన్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను లబ్ధిదారులు వేగవంతం చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇంత బిల్లుల చెల్లింపులో జాప్యం లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నిర్మాణ పనుల్లో ఇబ్బందులు తలెత్తితే లబ్ధిదారులు అధికారులకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నీరటి శ్రీనివాస్, హౌసింగ్ ఏఈ చిన్ను సహాని, పంచాయతీ కార్యదర్శి మాధవ్ జాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# యూరియాను ఫర్టిలైజర్ యాప్ ద్వారానే కొనుగోలు చేయాలి



మద్దూర్/మేజర్ న్యూస్. రైతులు తప్పనిసరిగా ఫర్టిలైజర్ యాప్ ద్వారానే యూరియాను కొనుగోలు చేయాలని మద్దూర్ మండల వ్యవసాయ శాఖ అధికారి ఏవో బూరెల రామకృష్ణ అన్నారు. సోమవారం మద్దూరు మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ షాపులలో రైతులు ఫర్టిలైజర్ యాప్ ద్వారా యూరియాను బుక్ చేసుకుని కొనుగోలు చేసే విధానంపై రైతులకు అవగాహన కల్పించారు. యూరియాను బుక్ చేసుకోవడానికి ఫోన్లో ప్లే స్టోర్ కి వెళ్లి యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. బుక్ చేసుకునే విధానంపై సందేహాలు ఉంటే తమ దగ్గరలో ఉన్న వ్యవసాయ విస్తరణ అధికారులు ఏఈఓ లను సంప్రదించాలని సూచించారు. తప్పకుండా ప్రతి రైతు యాప్ ద్వారానే యూరియాను కొనుగోలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రాజు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్ మున్సిపాలిటీలో....

# కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి



**హుస్నాబాద్ మేజర్ న్యూస్:**

ఈనెల 11 న జరిగే ఎన్నికల్లో హుస్నాబాద్ లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని 20 స్థానాలు గెలిపించి తనకు మరింత బలాన్ని ఇవ్వాలని హుస్నాబాద్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తామని రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. హుస్నాబాద్ లో మున్సిపల్ ఎన్నికలకు 1,2,3,12,13,14 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు స్థానిక ముఖ్య నేతలతో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ సోమవారం రోజున డోర్ టూ డోర్ ప్రచారం నిర్వహించారు. ప్రచారం లో గడపగడప కి వెళ్తూ మహిళలు, చిన్నారులను, వృద్ధులను ఆత్మీయంగా పలకరిస్తూ ప్రజా పాలన ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు వివరించారు. ఫిబ్రవరి 11 న జరిగే ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఓటు అభ్యర్థించారు.ఒకటవ వార్డులో అనూష సాగర్ ,రెండవ వార్డులో లత కృష్ణ స్వామి ,మూడవ వార్డులో కొండ రజిత , 12 వార్డులో కేశినేని రమేష్ ,13 వార్డులో పచ్చిమట్ల శ్రీకాంత్ ,14 వ వార్డులో దండి లక్ష్మీ లకు మద్దతుగా ప్రచారం నిర్వహించి వారిని ఓటర్లకు పరిచయం చేస్తూ స్థానికంగా ఉండే నేతలు నిరంతరం సమస్యలలో ప్రజలకు అండగా ఉంటారని, వార్డులో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు. హుస్నాబాద్ పట్టణంను ప్రత్యేక ప్రణాళిక ద్వారా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.గత ప్రభు త్వంలో 10 సంవ త్సరాల్లో ఒక్క డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వలేదని,హుస్నాబాద్ పట్టణంలో ఈ ఒక్క సంవత్సరమే 500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని ,200 యూనిట్ల ఉచిత విద్యుత్,మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం ,సన్న బియ్యం పంపిణీ,నూతన రేషన్ కార్డులు,మహిళలకు వడ్డీలేని రుణాలు లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని పేర్కొన్నారు.హుస్నాబాద్ లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ కి 20 స్థానాలు ఇచ్చి తనకి మరింత ఆత్మస్థైర్యాన్ని ఇవ్వాలని పేర్కొన్నారు.హుస్నాబాద్ పట్టణంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు పూర్తి చేస్తున్నామని 250 పడకల ఆసుపత్రి నిర్మాణం జరుగుతుందనీ, హుస్నాబాద్ కి ఇంజనీరింగ్ కళాశాల, ఎల్లమ్మ చెరువు సుందరీకరణ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని వెల్లడించారు.ఉపాధి అవకాశాలు పెంచడానికి ఇండస్ట్రియల్ కారిడార్ తీసుకొస్తు న్నామన్నారు. మహిళలకు స్వీయ ఉపాధి పెంచుకో వడానికి సెట్విన్ శిక్షణ ఇస్తున్నామన్నారు. ఎల్లమ్మ చెరువు దగ్గర ఫిషరీస్ మార్కెట్,కోల్డ్ స్టోరేజ్ నిర్ణయిస్తామని ప్రతిపాదనలు పంపామని వెల్లడించారు. ప్రభుత్వం మరింత అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేలా బలన్నివ్వాలని ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లకు మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు.



# జిల్లా కలెక్టర్... ఆకస్మిక పర్యటనలు



(మొదటి పేజీ తరువాయి..)

వృద్ధునితో మాట్లాడుతూ దృష్టి లోపం ఎక్కువగా ఉంటే జిజిఎచ్ కి పంపించాలని మెడికల్ ఆఫీసర్ ను ఆదేశించారు. ఆకుకూరలు బాగా తినాలని, రాగి జావా తాగాలని ప్రభుత్వ ఆసుపత్రిలోనే వైద్యం చేయించుకోవాలని రోగులకు సూచించారు. పి హెచ్ ప్రాంగణంలో చెట్లకు నీరు పోసి శుభ్రం చేయించాలని తెలిపారు.అనంతరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లోని మధ్యాహ్న భోజన ప్రక్రియను ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రాథమిక పాఠశా లలో ఒకే కూర టమాటా పప్పు, హై స్కూల్ లో పప్పుతో పాటు ఆలుగడ్డ టమాటా సరిపడినంత వండలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల హాజరు ప్రకారం వంట చెయ్యాల న్నారు. ఇష్టానుసారంగా వండి పిల్లలకు ఏదో కూరతో తింటారు కదా అని నిర్లక్ష్యం వహిస్తారని ప్రిన్సిపల్ పైన మండి పడ్డారు. విద్యార్థులు హాజరు ప్రకారం కూరలు సరిపడినంత వండనందుకు ప్రిన్సిపల్ పైన యాక్షన్ తీసుకోవాల్సిందిగా డీఈఓ ను ఫోన్ ద్వారా ఆదేశించారు. కామన్ డైట్ మెనూ తప్పని సరిగా పాటించాలని విద్యార్థులకు సరిపడినంత కూరగాయలు అందించాలని విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కిచెన్ గార్డెన్ పరిశీలిస్తూ కొత్తిమీర, తోటకూర, మెంతికూర ఇలా ప్రతిదీ రోజు కూరల్లో వాడాలని గార్డెన్లో కలుపు తీసి రోజు నీరు పెట్టాలని వంట సిబ్బందినీ ఆదేశించారు.

# పంచాయతీ లెక్కలు అడిగితే సెలవుల బాట!

(మొదటి పేజీ తరువాయి..)

చెప్పాల్సిన బాధ్యతను తప్పించుకోవడమే లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

***సమయపాలన అంటే ఏమిటో తెలియదా?***

మండల పరిధిలోని కొన్ని గ్రామపంచాయతీల్లో అధికారులుఉదయం 11:30 12 గంటలకు రావడం,మధ్యాహ్నం 2:30 3 గంటలకే వెళ్లిపోవడం సర్వసాధారణంగా మారిందని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

***ప్రభుత్వ భూములపై అక్రమ నిర్మాణాలు***

కొన్ని గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలల స్థలాలను కూడా ఆక్రమించుకొని నిర్మాణాలు చేపడుతున్నారని, అనుమతులకు మించి ప్రైవేటు నిర్మాణాలు జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపణలు ఉన్నాయి.

***గత పాలకవర్గాలతో కుమ్మక్కు?***

గత ప్రజాప్రతినిధులతో కుమ్మక్కై నిబంధనలకు విరుద్ధంగా పనులు చక్కబెట్టుకున్నారని, కొన్ని గ్రామపంచాయతీల్లో పనులు చేయకుండానే బిల్లులు తీసుకున్నారని కూడా ఆరోపణలు వినిపిస్తున్నాయి.జిల్లా అధికారుల తక్షణ జోక్యం కోరుతున్న ప్రజలుఈ వ్యవహారంపై జిల్లా స్థాయి అధికారులు వెంటనే స్పందించాలని,అధికారులు సమయానికి విధులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని,ప్రభుత్వ భూములపై అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు చేపట్టాలని,గతంలో చేపట్టిన అభివృద్ధి పనులపై సమగ్ర విచారణ జరిపించాలని,నిధుల దుర్వినియోగం జరగకుండా చూడాలనిప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



# బొమ్మ బొరుసు ఆటగాళ్లు అరెస్ట్

**కొల్చారం సూర్య మేజర్ న్యూస్....**

కొల్చారం మండలంలోని దుంపలకుంట గ్రామం, వాటర్ ట్యాంక్ సమీపంలో బొమ్మ బొరుసు ఆడుతున్న ఆరుగురిని టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు తెలిపారు.విశ్వసనీయ సమాచారం ఆధారంగా టాస్క్ ఫోర్స్ సీఐ రాజాశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో దుంపలకుంట గ్రామంలో బొమ్మ బొరుసు ఆడుతున్న వ్యక్తులపై దాడి నిర్వహించారు. ఈ దాడిలో 6 మందిని అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి రూ. 4,054/- నగదు మరియు 4 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.అరెస్టయిన వారు తంద్రు పోచయ్య, పెద్దాపుట్టి లక్ష్మణ్, దప్పు అశోక్, ఉసికె లడ్డు, కోలా కళ్యాణ్, గల్ల యెషోబుగా పోలీసులు గుర్తించారు. వారిని కొల్చారం పోలీస్ స్టేషన్కు తరలించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, జిల్లాలో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పేకాట, బెట్టింగ్ వంటి జూద కార్యకలాపాల వల్ల అనేక కుటుంబాలు ఆర్థికంగా నష్టపోతున్నాయని, ముఖ్యంగా యువత తప్పు మార్గాలు ఎంచుకోకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ప్రజలు కూడా ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని జిల్లా ఎస్పీ డి.వి శ్రీనివాసరావు తెలిపారు.

# సంగారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు

## జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య
## హెల్ప్ డెస్క్ ఫోన్ నంబర్ : 81253 52721.

**సంగారెడ్డి, మేజర్ న్యూస్ ప్రతినిధి....**

జిల్లాలో మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ఫిర్యాదులను స్వీకరించేందుకు సంగారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు.మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులు, సందేహాల నివృత్తి కోసం హెల్ప్ డెస్క్ ఫోన్ నంబర్ 81253 52721 కు కాల్ చేసి ఫిర్యాదులు చేయవచ్చని కలెక్టర్ తెలిపారు.ఈ హెల్ప్ డెస్క్ మున్సిపల్ ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రభుత్వ సెలవు రోజులతో సహా 24 గంటలు, మూడు షిఫ్టులలో సిబ్బంది విధులు నిర్వహిస్తూ నిరంతరంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. హెల్ప్ డెస్క్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదును వెంటనే నమోదు చేసి పరిశీలించి, ఎన్నికల నిబంధనలు మరియు మార్గదర్శకాల మేరకు సంబంధిత అధికారులతో సమన్వయం చేసి తక్షణ చర్యలు తీసుకునేలా ఏర్పాట్లు చేశామని కలెక్టర్ తెలిపారు.



# గీతంలో త్యాగరాజ ఆరాధన



**పటాన్ చెరు మేజర్ న్యూస్....**

హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్- లలిత, ప్రదర్శన కళల విభాగం ఆధ్వర్యంలో సోమవారం త్యాగరాజ ఆరాధన 2026 వేడుకలను సంగీత కార్యక్రమాల ద్వారా ఘనంగా నిర్వహించి, ఆయనకు ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, కర్ణాటక సంగీతాన్ని ఓపెన్ ఎలక్టివ్ గా, మైనర్ ప్రోగ్రామ్ గా ఎంపిక చేసుకున్న విద్యార్థులు త్యాగరాజ కీర్తనలను హృద్యంగా ఆలపించారు. వారికి వయోలిన్ పై మహావాది వాసు, మృదంగంపై ఎం.చంద్రకాంత్ సహకారం అందించగా, వారి సహకారం ప్రదర్శన ఆధ్యాత్మిక లోతును, సంగీతంపై శ్రద్ధను పెంచాయి.తొలుత ఈ ప్రదర్శన ఆనందు మురళి, మృదు రవళిల 'ఎందరో మహానుభావులు..'తో ఆరంభమై, ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించింది. ఆ తరువాత మృదు రవళి ఒంటరిగా 'నమో నమో రాఘవ', 'మనవ్యాలకించర..', 'బాల కనక మయా..', ఆ తరువాత చారుకేశి రాగం, అంతకు మించి ఆలాపన, తాళం, పల్లవిల మేళవిందు, వాద్య సహకార జుగల్ బందీతో అలరించారు. 'ఆడమోదిగలడే..', 'హరిదాసులు వెడలె ముచ్చటకని..' వంటి చక్కని పాటలతో ప్రేక్షకులను మైమరించారు.ఇక విద్యార్థులు 'రామా కోదండ రామా.. కళ్యాణ రామా..', గంధము పూయరుగా.. పన్నీరు గంధము పూయరుగా..' ప్రదర్శనలు ప్రేక్షకుల మన్ననలను చూరగొని, కరతాళ ధ్వనులతో వేదిక మార్మోగింది. ఈ ప్రదర్శనలు త్యాగరాజ కవి యొక్క ఆధ్యాత్మిక లోతును, సంగీత వారసత్వాన్ని అద్భుతంగా ఆవిష్కరించాయి.శాస్త్రీయ సంగీతం, నృత్యం, సంప్రదాయాన్ని మేళవించి, నిర్వహించిన ఈ ఆరాధన సుసంపన్నమైన సాంస్కృతిక అనుభవాన్ని అందించడమే గాక, మనదేశ గొప్ప కళాత్మక వారసత్వాన్ని కాపాడటానికి గీతం యొక్క నిబద్ధతను పునరుద్ఘాటించింది.లలిత, ప్రదర్శన కళల విభాగం సమన్వయకర్త డాక్టర్ వై.లలితా సింధూరి పర్యవేక్షణలో, అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఆనందు మురళి, దర్భా మృదురవళి ఈ ఆరాధనా కార్యక్రమాన్ని సమన్వయం చేశారు

# లేబర్ కోడ్స్ కార్మికుల మెడకు ఉరితాళ్లు

## కొత్త కార్మిక చట్టాలను వెంటనే ఉపసంహరించాలి
## ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి
## సీఐటీయూ ఎగ్జిక్యూటివ్ నెంబర్ ఎర్రోళ్ల రవి



**కొండాపూర్ మేజర్ న్యూస్**

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త లేబర్ కోడ్స్ కార్మికుల హక్కులను పూర్తిగా కాలరాస్తున్నాయని, ఇవి కార్మికుల మెడకు ఉరితాళ్లుగా మారాయని సీఐటీయూ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఎర్రొల్ల రవి విమర్శించారు.కొత్త కార్మిక చట్టాల వల్లరోజుకు, వారానికి అధిక పని గంటలు (వారానికి 72 గంటలు)కనీస వేతనానికి హామీ లేకపోవడంసమ్మె హక్కు తొలగింపు ట్రేడ్ యూనియన్లను నిర్వీర్యం చేసే నిబంధనలు వంటి అంశాలతో కార్మికులు తీవ్రమైన నష్టానికి గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు .ఇప్పటికే తక్కువ వేతనాలతో, అస్థిర ఉపాధితో ఇబ్బంది పడుతున్న కార్మికులపై ఈ లేబర్ కోడ్స్ మరింత భారాన్ని మోపుతున్నాయని తెలిపారు. కార్మికుల హక్కులను కాపాడాల్సిన ప్రభుత్వం యాజమాన్యాలకే అనుకూలంగా చట్టాలు తెచ్చి కార్మిక వర్గాన్ని బానిసత్వం వైపు నెట్టుతోందని ఆరోపించారు.ఈ పరిస్థితికి వ్యతిరేకంగా ఫిబ్రవరి 12న జరగనున్న దేశవ్యాప్త సమ్మెను కార్మికులంతా ఏకతాటిపైకి వచ్చి జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. లేబర్ కోడ్స్‌ను తక్షణమే ఉపసంహరించుకునే వరకు ఉద్యమం ఆగదని స్పష్టం చేశారు.

# నామినేషన్లు ఉపసంహరించుకున్న ఇద్దరు బిఆర్ఎస్ అభ్యర్థులు

**జిన్నారం మేజర్ న్యూస్:**

మున్సిపల్ సాధారణ ఎన్నికలు 2026 ప్రక్రియలో ప్రధాన ఘట్టం నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ సోమవారం ప్రారంభమైంది. నామినేషన్ల ఉపసంహరణకు మూడవ తేదీ మంగళవారం సాయంత్రం మూడు గంటల వరకు సమయం ఉంది. టిఆర్ఎస్ పార్టీకి చెందిన ఇద్దరు అభ్యర్థులు తమ నామినేషన్లు ఉపసంహరించుకున్నట్లు జిల్లా ఎన్నికల సహాయాధికారి గడ్డపోతారం మున్సిపల్ కమిషనర్ వెంకటరామయ్య పేర్కొన్నారు. వారి వివరాలను వెల్లడించారు. టిఆర్ఎస్ పార్టీకి చెందిన జలగరి లావణ్య 11వ వార్డ్, కుమ్మరి విష్ణు 17వ వార్డు నుంచి నామినేషన్ విత్ డ్రా చేసుకున్నారని కమిషనర్ తెలిపారు. కాగా కాంగ్రెస్ బిజెపి ఇతరుల నుంచి ఎలాంటి ఉపసంహరణలు లేవని స్పష్టం చేశారు.

# చెత్త పారవేస్తే కఠిన చర్యలు

## బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేసిన మహిళలకు జరిమానా విధింపు



**జిన్నారం మేజర్ న్యూస్:**

బొల్లారం డివిజన్ పరిధిలో పబ్లిక్ ప్రదేశాలు రోడ్ల పక్కన ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ స్థానికులు చెత్త పారవేత్త పై ఆగ్రహం వ్యక్తం అవుతుంది.ఈ మేరకు సోమవారం జనాలు సంచరించే రోడ్డుపక్కనే చెత్త పారవేసిన మహిళలకు సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్ ఆదేశాల మేరకు శానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్ జరిమానా విధించారు. ప్రజారోగ్యాన్ని దెబ్బతీసేలా ఎక్కడపడితే అక్కడ చెత్త వేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. డివిజన్ స్వచ్ఛతకు సహకరిస్తూ చెత్త సేకరణకు వచ్చే కార్మికులకు చెత్త అప్పగించాలని అవగాహన కల్పించారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని హెచ్చరించారు. కార్యక్రమంలో స్థానిక మహిళలు పాల్గొన్నారు.

# యూరియా పూర్తిగా ఆన్‌లైన్ బుకింగ్

## వ్యవసాయ అధికారి గణేష్



**కొండాపూర్ మేజర్ న్యూస్**

యూరియా ఫర్టిలైజర్‌ను పూర్తిగా ఆన్‌లైన్ బుకింగ్ ద్వారానే కొనుగోలు చేయాలి. ఇందుకోసం ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిన ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ను రైతులు తమ మొబైల్‌లో డౌన్‌లోడ్ చేసుకుని, మొబైల్ నంబర్‌తో సులభంగా లాగిన్ కావచ్చు.యాప్‌లో లాగిన్ అయిన వెంటనే సమీపంలోని ఫర్టిలైజర్ దుకాణాల్లో యూరియా లభ్యత వివరాలు కనిపిస్తాయి. అందుబాటులో ఉన్న దుకాణాన్ని ఎంపిక చేసుకుని రైతులు యాప్ ద్వారానే బుకింగ్ చేయాలి. బుకింగ్ చేసిన 24 గంటల్లోపు యూరియాను తప్పనిసరిగా తీసుకోవాలి.రైతులకు వారి భూమి విస్తీర్ణాన్ని ఆధారంగా చేసుకుని యూరియా కేటాయింపు జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి గణేష్ తెలిపారు.

# ప్రత్యేక తరగతుల పరిశీలన

**పెద్దశంకరంపేట మేజర్ న్యూస్**

మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎస్సెస్సీ విద్యార్థులకు కొనసాగుతున్న ప్రత్యేక తరగతులును ఎంఈఓ వెంకటేశం సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులను పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధం చేయాలని, విద్యార్థులు సందేహాలను నివృత్తి చేసుకోవాలని, ప్రణాళిక ప్రకారం చదువుకొని పరీక్షలో విజయం సాధించాలని సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలన్నారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల కాంప్లెక్స్హెచ్ఎంలు, ఉపాధ్యాయులున్నారు

